ఉత్తమ సేవకు ప్రశంస

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారి వారి శాఖల ద్వారా ప్రజలకు అందించిన సేవలను అడిగి తెలుసుకుంటూ, ఒక్కో ఉద్యోగిని అభినందించారు. **-కలెక్టరేట్, జనవరి 26**

కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్, తదితరులు

గంగాధర: మధురానగర్‌లో గణతంత్ర వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

తిమ్మాపూర్: ఎల్ఎండీలోని క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ

కరీంనగర్ బల్దియా కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ శ్రీనివాస్, మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు

మదినిండా మువ్వన్నెల రెపరెపలు

- **జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు**
- **జాతీయ జెండా ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లోని 'నమస్తే తెలంగాణ' యూనిట్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న బ్రాంచ్ మేనేజర్ ప్రకాశ్‌రావు, సిబ్బంది

కార్పొరేషన్/కలెక్టరేట్/రాంనగర్/విద్యానగర్/కొత్తపల్లి/కమాన్‌చౌరస్తా/ తెలంగాణచౌక్/ కోర్టుచౌరస్తా/ కరీంనగర్ రూరల్/ హుజూరాబాద్/ టౌన్/ రూరల్/ జమ్మికుంట/ ఇల్లంద కుంట/ సైదాపూర్/ వీణవంక / మానకొండూర్/ రూరల్/ తిమ్మాపూర్ / రూరల్/ శంకరపట్నం/ చిగురుమామిడి / గన్నేరువరం/ గంగాధర/ చొప్పదండి, జనవరి 26: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. కాగా, కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, తీగల గుట్టపల్లిలోని కేసీఆర్ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, బల్దియా కార్యాలయంలో కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు, బల్దియా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర టాక్సీస్ ఎదుట కారు టాక్సీ స్టాండ్ వద్ద, మున్సిపల్ వాటర్ ట్యాంక్, మున్సిపల్ లేబర్ యూనియన్ (బీఆర్‌టీయూ) కార్యాలయాల్లో, భగత్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయం, భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం, చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో, గోదాంగడ్డ ఆటో స్టాండ్ వద్ద, ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప టెంపుల్ వద్ద, గోదాంగడ్డలోని ధోబీఘాట్ వద్ద, పెద్దమ్మ యూత్ ఆధ్వర్యంలో భగత్‌నగర్‌లోని పెద్దమ్మ టెంపుల్‌లో, జైభూన్ యూత్ ఆధ్వర్యంలో, భగత్‌నగర్‌లోని పెద్దమ్మ టెంపుల్ సమీపంలో, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రామచంద్రాపూర్ కాలనీ బైపాస్ రోడ్డులోని పెద్దమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో మేయర్ సునీల్‌రావు పాల్గొని జెండా ఆవిష్కరించారు. సుభాష్‌నగర్‌లోని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, రాంనగర్‌లోని ఆటో యూనియన్ వద్ద బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ జెండా ఆవిష్కరించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి నర్సింగ రావు, ప్రధాన కార్యదర్శి తొడుపునూరి కరుణాకర్, కోశాధికారి గుర్రం ఆనందరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు బోయినపల్లి ప్రభాకర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి అన్నమనేని సుధాకర్‌రావు, సభ్యులు పాల్గొన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జడ్పీ కార్యాలయంలో జడ్పీ సీఈవో పవన్‌కుమార్, భూగర్భ జలవనరుల శాఖ కార్యాలయంలో ఏడీ శైలశ్రీ మల్లికాదేవి, ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో ఎస్ఈ సాంబశివరావు, జలవనరుల శాఖ కార్యాలయంలో ఈఎన్‌సీ శంకర్, ఎంఐఐ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జెండా ఎగురవేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ వద్ద సీపీ అభిషేక్ మొహంతి, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డీసీపీ (పరిపాలన) రాజు, జిల్లా జైలు ఆవరణలో సూపరింటెండెంట్ సమ్మయ్య జెండా ఎగురవేశారు. సబ్ జైలు అధికారి శ్రీనివాస్, వైద్యాధికారి వేణుగోపాల్, జైలర్లు శ్రీనివాస్, రమేశ్, డిప్యూటీ జైలర్లు పాల్గొన్నారు. కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్ వీరారెడ్డి, కరీంనగర్ పట్టణ పద్మశాలీ సంఘ భవనంలో అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు జెండాను ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, నాయకులు మోర రాజేశం, ఆంజనేయులు, కనకయ్య, చంద్రశేఖర్, వాసు, నల్ల శ్రీధర్, మాసం సుధాకర్, రామకృష్ణ, సందీప్, తదితరులు పాల్గొన్నారు. మెడికవర్ దవాఖానలో డాక్టర్ ప్రతిష్టారావు, టీఎన్జీవోస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, వాణీనికేతన్ బాల విహార్ పాఠశాలలో డైరెక్టర్ రేణుక, మానేరు విద్యా సంస్థల్లో విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగురవేశారు. కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో వీసీ ప్రొఫెసర్ మల్లేశ్, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి, ఎస్సారార్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ, పారమిత విద్యాసంస్థల్లో విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద్ రావు, బ్లూబెల్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జంగ సునీత-మనోహర్‌రెడ్డి, శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి, సిద్ధార్థ పాఠశాలల్లో విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఆయా విద్యా సంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫిలింభవన్‌లో నిర్వహించిన వేడుకల్లో కఫిసా అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, లక్ష్మీ గౌతమ్, సయ్యద్ ముజఫర్, అన్నవరం దేవేందర్, వీహెచ్‌పీ కార్యాలయంలో రాష్ట్ర సహకార్యదర్శి కోమల్ల రాజేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఇనుగంటి మధుసూధన్ రావు, జిల్లా కార్యదర్శి వుట్కూరి రాధాకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని కార్మిక శాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సామ్యూల్‌జాన్, ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఈడీ రఘునాథ రావు, తెలంగాణ నాయీబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య, వెలమ సంఘ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్ రావు, అంబేద్కర్ విగ్రహం వద్ద మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సీపీఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జెండా ఎగురవేశారు. జిల్లా కోర్టు భవన సముదాయంలో జడ్జి ప్రతిమ జెండా ఆవిష్కరించారు. న్యాయమూర్తులు శ్రీవాణి, నీరజ, వివేక్, లక్ష్మీ కుమారి, అరుణ, తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. హుజూరాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ జీవన్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజు, ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ సునీత, ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ ఠాకూర్ ఈశ్వర్ సింగ్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మక్సూద్ అలీ, నాగార్జున డెయిరీ చైర్మన్ ప్రభాకర్‌రావు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. హుజూరాబాద్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ కార్మికుల సంఘ కార్యాలయం వద్ద గౌరవాధ్యక్షురాలు, వైస్ చైర్‌పర్సన్ నిర్మల, కార్మికశాఖ కార్యాలయం వద్ద ఏఎల్‌వో చందన, పోలీస్‌స్టేషన్‌లో టౌన్ సీఐ రమేశ్, రూరల్ కార్యాలయంలో రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ దుర్గాభవాని, ఏరియా దవాఖానలో సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, భవిత కార్యాలయం వద్ద ఎంఈవో కేవీ నర్సింహారెడ్డి, హుజూరాబాద్ కోర్టులో ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్, ఐసీడీఎస్‌లో సీడీపీవో భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ కార్యాలయం వద్ద, హాకీ అసోసియేషన్ వద్ద పార్టీ పట్టణాధ్యక్షుడు, హాకీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, పోస్టాఫీస్‌లో డివిజన్ ఎస్పీ మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగాపూర్ కిట్స్, వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు ఈశ్వరయ్య, హనుమకుమార్, జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బల్దియా చైర్‌పర్సన్ గందె రాధిక, ఎంపీపీ రాణి పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేశ్, మున్సిపల్, తెలంగాణ చౌక్ వద్ద కమిషనర్ బీ శ్రీనివాస్, చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రజిని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కల్పన, వ్యవసాయ మార్కెట్‌లో కార్యదర్శి రెడ్డినాయక్, కేవీకేలో వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్‌లో చైర్మన్, కార్యదర్శి సంపత్, రవి, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో రాజశేఖర్, జూనియర్ కాలేజీలో గంగాధర్, ఏవో కార్యాలయంలో ఏవో గోవర్ధన్‌రెడ్డి, ఆబ్కారీలో సీఐ అక్బర్‌హుస్సేన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇల్లందకుంట తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రాణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజ్‌కుమార్, ఏవో కార్యాలయంలో ఏవో రజిత, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈవో సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైదాపూర్ తహసీల్ కార్యాలయం వద్ద డీటీ మల్లేశం, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో పద్మావతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఆరోగ్యం, మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో వైదేహి, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో వెంకటనర్సింహారెడ్డి, వెన్కేపల్లి సింగిల్‌విండో వద్ద చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో వద్ద చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, కేజీబీవీలో ఎస్‌వో రజిత, బీఆర్ఎస్ కార్యాలయంలో వద్ద పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. వీణవంక తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుమల్‌రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వంశీకృష్ణ, సొసైటీలో సీఈవో ప్రకాశ్‌రెడ్డి, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్టేట్ యూత్ ప్రెసిడెంట్ నరసింహాచారి, వికలాంగుల సంక్షేమ భవనంలో అధ్యక్షుడు శ్రీనివాస్, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. నర్సింగాపూర్‌లో సర్పంచ్ సౌజన్య-తిరుపతిరెడ్డిని సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. జడ్పీటీసీ వనమాల-సాధవరెడ్డి, వైస్ఎంపీపీ లత-శ్రీనివాస్ పాల్గొన్నారు. మానకొండూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ కార్యదర్శి మనోహర్, మానకొండూర్ సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజ్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచన పాల్గొన్నారు. మానకొండూర్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ రాజు జెండాను ఆవిష్కరించారు. గట్టుదుద్దెనపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీతో పాటు 10వ తరగతి విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్‌ను సర్పంచ్ దేవ సతీశ్ రెడ్డి ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర ఫలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. తిమ్మాపూర్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సురేందర్, పోలీసు స్టేషన్‌లో సీఐ స్వామి, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రామ్మోహన్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. శంకరపట్నం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ అనుపమ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీవాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిగురుమామిడిలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సహకార సంఘం వద్ద సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి విప్లవశ్రీ, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లక్ష్మణ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, సెర్ప్ కార్యాలయం వద్ద ఏపీఎం సంపత్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో నర్సయ్య, ఎమ్మార్సీ వద్ద హెచ్ఎం లింగారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజేశ్, తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నరేందర్, ఏవో కార్యాలయం వద్ద ఏవో రంజిత్‌కుమార్, రేకొండలో హలిక్ శ్రమజీవి కోఆపరేటివ్ సొసైటీలో అధ్యక్షుడు కొమురయ్య జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జెండాను ఆవిష్కరించి నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ దూలం బాలాగౌడ్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్‌రావు, ఎంపీడీవో మల్హోత్ర, సీడీపీవో కస్తూరి, తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎస్ఐ అభిలాష్, సబ్‌రిస్ట్రార్ పద్మ, ఎంఈవో వేణుకుమార్, ఏవో రాజు, ఏపీఎం పవన్, పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గన్నేరువరం తహసీల్ కార్యాలయంలో భిక్షపతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కిరణ్మయి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరసింహారావు, మండల సమాఖ్య కార్యాలయంలో లావణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. చొప్పదండిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై, జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, సింగిల్ విండో చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పరేడ్ మైదానంలో అలరించిన ప్రదర్శనలు

గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లాలోని పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కలెక్టర్ పమేలా సత్పతి ఆలోచన మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల గొప్పదనం, అందులో విద్యావిధానం గురించి తెలియజేసే మన బడులు.. చదువులమ్మ గుడులు నాటికకు విశేష స్పందన వచ్చింది.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న పొన్నం

• మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, జనవరి 26: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని, ఆయన విధానాన్ని మార్చుకోవాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమిస్తే కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల్లో తాను లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించొద్దని, శంకుస్థాపనలు చేయొద్దని అధికారులు, అక్కడి ప్రజాప్రతినిధులను ఆదేశించడం సరికాదన్నారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల హక్కులను హరించేలా వ్యవహరించడం మంత్రికి తగదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తయిందని, ఈ నెల 30వ తేదీలోగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాంరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, తదితరులు

చిగురుమామిడి, జనవరి 26: ముదిమాణిక్యంలో బీఆర్ఎస్ నాయకుడు చెప్యాల నారాయణరెడ్డి తండ్రి రాం రెడ్డి ఇటీవల మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబాన్ని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అలాగే, నవాబుపేటలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు బోయిని మనోజ్ తండ్రి వెంకటయ్య, అదే గ్రామానికి చెందిన ఇసుగాల లక్ష్మారెడ్డి, ఓగులాపూర్‌లో తాటిపెల్లి దుర్గవ్వ మృతిచెందగా, వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

'రాజకీయ పదవులు ప్రజలు పెట్టిన భిక్ష'

జమ్మికుంట, జనవరి 26: 'ఈ పదవులు ప్రజలు పెట్టిన భిక్ష. లాక్కుంటేనో.. బెదిరిస్తేనో.. వచ్చేవి కాదు. ప్రజల మన్ననలు పొందాలే. అధికారంలోకి రావాలే. అంతేకానీ, నా బిడ్డ పెళ్లి సమయంలో అవిశ్వాసం పేరుతో నన్ను, మా కౌన్సిలర్లను ఇబ్బందికి గురి చేశారు. ఏమైంది. చివరకు ధర్మమే గెలిచింది. అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాసం వీగిపోయేలా కృషి చేసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో పాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. పార్టీలకతీతంగా కలిసి కట్టుగా పనిచేద్దాం. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుదాం..' అని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. చైర్మన్‌పై అవిశ్వాసం వీగిపోయిన తర్వాత తొలిసారి ఆయన తన నివాసంలో, కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచిన పొనగంటి మల్లయ్య కాంగ్రెస్‌లో చేరాడని, ఆయన చరిత్ర జమ్మికుంట ప్రజలందరికీ తెలుసన్నారు. అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్‌తో పాటు మద్దతు పలికిన సభ్యులు సమావేశానికి వస్తారని అనుకున్నానని, అవిశ్వాసం వీగిన తర్వాత కూడా గణతంత్ర వేడుకలకు హాజరుకాకపోవడం బాధాకరమన్నారు. అవిశ్వాస క్యాంపు కౌన్సిలర్లందరూ ప్రజా క్షేత్రంలోకి రావాలని కోరారు. అవిశ్వాసం వీగిపోయిన తన గెలుపును జమ్మికుంట ప్రజల గెలుపుగా ప్రకటించారు. అనంతరం స్థానిక నాయకులు చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఇక్కడ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న-కోటి, పీఏసీఎస్ చైర్మన్ సంపత్, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

జెండా పండుగకు వెళ్లొస్తూ మృత్యుఒడికి

- **బైక్ అదుపుతప్పి యువకుడి తలకు గాయం**
- **అక్కడికక్కడే దుర్మరణం**
- **కరీంనగర్-సిరిసిల్ల బైపాస్ రోడ్డులో ప్రమాదం**
- **హెల్మెట్ ఉంటే బతికే అవకాశం**

రాంనగర్, జనవరి 26: రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొని బైక్‌పై తిరిగొస్తున్న యువకుడు అనుకోని రీతిలో మృత్యుఒడికి చేరాడు. బైక్‌పై అతివేగంగా వస్తూ.. అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టి ప్రాణాలు కోల్పోయాడు. తలకు బలమైన గాయం కావడంతోనే చనిపోగా.. హెల్మెట్ పెట్టుకొని ఉంటే బతికే అవకాశం ఉండేదని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది. కరీంనగర్ వన్‌టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చామనపల్లికి చెందిన బైర శేఖర్(23) కరీంనగర్ జిల్లాకేంద్రం విద్యానగర్‌లో తల్లిదండ్రులతో ఉంటున్నాడు. గణతంత్ర దినోత్సవం కోసమని శుక్రవారం ఉదయం శేఖర్ తన బంధువులు కుమార్, సాయికుమార్, అమరవాడ శివకుమార్‌తో కలిసి బైక్‌లపై రామకృష్ణ కాలనీ వెళ్లాడు. వేడుకల అనంతరం బైక్‌పై ఒక్కడే తిరిగి వస్తున్నాడు. కరీంనగర్ - సిరిసిల్ల బైపాస్ రోడ్‌లో ఐటీ టవర్ సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పింది. డివైడర్‌పై నుంచి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ఈ ఘటనలో శేఖర్ తల సిమెంటు దిమ్మెకు తగిలి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. అతడి వెనుక మరో బైక్‌పై వస్తున్న కుమార్ జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపాడు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న శేఖర్ తల్లి లక్ష్మి, రక్తపు మడుగులో ఉన్న కొడుకు మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. శేఖర్ తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సరిలాల్ తెలిపారు.

డెంగీతో వివాహిత మృతి

మానకొండూర్ రూరల్, జనవరి26: శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు అమ్మిగల్ల సరిత (30) డెంగీతో మృతి చెందినట్లు గ్రామస్తులు, మానకొండూర్ పీహెచ్‌సీ సీహెచ్‌వో రాజూనాయక్ తెలిపారు. వారి కథనం ప్రకారం వివరాలు.. సరితకు వారం క్రితం తీవ్ర జ్వరం రావడంతో కరీంనగర్ ప్రభుత్వ దవా